క్లుప్తంగా

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



గ్రామస్తులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

బాలాయపల్లి (డక్కిలి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మీ తెలిపారు. ఆమె శనివారం సుబ్రమణ్యం గ్రామంలో షణ్ముఖ సుబ్రమణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సురేష్, లోక్ నాయుడును పలకరించారు. గ్రామస్తులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ కార్తీక్‌రెడ్డి, దేవికా చౌదరి, బాబురెడ్డి, జయకర్ ఉన్నారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

రాపూరు: రాపూరు ఆర్టీసీ డిపోలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన లభించిందని మేనేజర్ అనీల్‌కుమార్ తెలిపారు. పలువురు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాపూరు నుంచి చెన్నైకి బస్సు నడపాలని, నెల్లూరు నుంచి వచ్చే రాత్రి 10 గంటల బస్సును 10.15లకు వచ్చేలా చూడాలని, రాపూరు నుంచి ఏఎస్‌పేటకు బస్సు నడపాలని కోరారని తెలిపారు.

ఘనంగా పల్లకి సేవ

చిల్లకూరు: మండలంలోని కలవకొండలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దాతలు భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి పల్లకీ సేవ నిర్వహించారు.

సంక్షేమ పథకాలను కొనసాగించుకుందాం



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

పెళ్లకూరు: ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించుకోవడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి కోరారు. ఆయన శనివారం నెలబల్లి గ్రామ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు పట్టాలు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి ధృవీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, వీఆర్వో మొబీనా, కార్యదర్శి మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

చిల్లకూరు: మండల కేంద్రమైన చిల్లకూరులోని ఒకటి, రెండవ సచివాలయాల పరిధిలోని జగనన్న కాలనీలకు సంబంధించి లబ్ధిదారులకు శనివారం ఇళ్ల పట్టాలను సచివాలయాల కన్వీనర్లు అందజేశారు. కన్వీనర్లు కొట్టు అశోక్, అనూరాధ, మల్లి శ్రీనివాసులు, యనమల అనుదీప్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి

చిల్లకూరు: అధికారులు నిరంతరం అధికారులకు అందుబాటులో ఉండి పంటల సాగులో సలహాలు ఇవ్వాలని ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ తెలిపారు. ముత్యాలపాడు పంచాయతీలోని గూడూరు ఏఎంసీ కార్యాలయంలో శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు పొలాల్లోకి వెళ్లేలా రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, ఏఎంసీ కార్యదర్శి జగదీష్ బాబు పాల్గొన్నారు.

అధికారుల విచారణ

వెంకటగిరి రూరల్: మండలంలోని పెట్లూరు రెవెన్యూ సర్వే నంబర్ 1లో ఉన్న భూమిని సీపీఐ ఆధ్వర్యంలో పెట్లూరు గ్రామస్తులు ఆక్రమించుకున్నారు. దీనిపై ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, అటవీశాఖ రేంజర్ రాజేంద్రప్రసాద్ విచారణ చేపట్టారు. ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి

గూడూరు రూరల్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సుబ్రమణ్యంరాజు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం సమావేశం నిర్వహించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులను సత్కరించారు. డిపో అధ్యక్షుడు వై.వి.నారాయణ, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మురుగమ్మ, జోనల్ నాయకులు ఇ.వి.కుమార్, తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురునాదం, సత్యనారాయణ, జిలాని, పద్మజ, డిపో కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

● ప్రజా సేవే లక్ష్యం



కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన పేరును శనివారం వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ 'సీఎం జగనన్న పెట్టిన రాజకీయ భిక్షతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నాను. అనేక కార్యక్రమాలు చేస్తూ ఎల్లప్పుడూ ప్రజల సేవలోనే ఉండాలనేదే నా కోరిక. ముఖ్యంగా గ్రామాల్లో పేదరికాన్ని రూపుమాపేందుకు జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల్లో నేనూ భాగస్వామినై సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు. చివరి వరకు ఇలాగే ప్రజాసేవకే అంకితమవుతా' అని పేర్కొన్నారు.

● మీ వెంటే నేనుంటా..



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం): సీఎం జగనన్న బాటలో నడుస్తూ అన్ని సమయాల్లోనూ పేదలకు అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'వెంకటగిరి నియోజకవర్గానికి, మా కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉంది. నా తండ్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సీఎం కావడం వెంకటగిరి ప్రజల చలవే. నేను కూడా పేదలకు సేవ చేయాలనే ఎన్నికల బరిలో నిలిచాను. ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 80 వేల కుటుంబాలతో మాట్లాడాను. వారి సమస్యలను పరిష్కరించాను. సీఎం జగనన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా' అని పేర్కొన్నారు.

● ప్రజల సంక్షేమమే ధ్యేయం



మేరిగ మురళీధర్

చిల్లకూరు: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ 'నన్ను వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడంపై సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటాను. ప్రతిపక్షాల వారు లోకల్.. నాన్ లోకల్ అని అంటున్నారు. నేను ఇప్పటికే గూడూరులో నివాసం ఏర్పరుచుకున్నాను. ప్రజలకు అందుబాటులో ఉన్నాను. 2019 నుంచి 2024 వరకు గూడూరులో వైఎస్సార్‌సీపీ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది. వీటికి కొనసాగింపుగా మిగిలిన పనులను పూర్తి చేసి గూడూరును గుడ్ ఊరుగా మార్చు చేస్తా' అని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తల సంబరాలు

- వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి ఖరారు
- బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేసిన కార్యకర్తలు



వెంకటగిరి: నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నివాసం ముందు బాణసంచాకాల్చుతున్న కార్యకర్తలు

వెంకటగిరి రూరల్: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రకటించడంపై నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నివాసం వద్ద బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని ప్రధాన కూడలి క్రాస్ రోడ్డు, త్రిభువని సెంటర్, కాశీపేట సెంటర్, పాత బస్టాండ్, పోలేరమ్మతల్లి ఆర్చి, పాలకేంద్రం సెంటర్‌లో బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ సేతరాసి బాలయ్య, కౌన్సిలర్లు ఆరి శంకరయ్య, మాడా జానకిరామయ్య, ఎంఎ నారాయణ, ఆటంబాకం శ్రీనివాసులు, వహిదా, యస్థానిబాషా, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కె రామతులసి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తి, వెంకటగిరి అసెంబ్లీ అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని ప్రకటించడంతో మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ మాట్లాడుతూ ఇరువురు అభ్యర్థులకు అధిక మెజారిటీ గెలిపించుకునేందుకు కృషిచేస్తామని తెలిపారు.

సైదాపురంలో...

సైదాపురం: వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కమార్‌రెడ్డిని ప్రకటించడంతో పార్టీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులురాజు, ఎంపీటీసీలు వెంకటరమణయ్య, శ్రీనివాసులు, పద్మ, అబ్బిరాజు, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, వివేక్, సుధీర్, అనిల్, పెంచలయ్య, ఈశ్వరయ్య, సుబ్బయ్య, గంగయ్య, యోగి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాపూరులో సంబరాలు జరుపుకుంటున్న మధురెడ్డి, పట్టాభిరామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి

డక్కిలిలో..

డక్కిలి: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే నేదురుమల్లి రామ్‌కుమారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శనివారం సంబరాలు జరుపుకున్నారు.దేవునివెల్లంపల్లి రోడ్డు సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్ఆర్ విగ్రహం వద్ద డక్కిలి యువత సంబరాలు చేసుకున్నారు. నాయకులు ఎం నారాయణరెడ్డి, వేణు నాయుడు, జీ శ్రీనివాసులునాయుడు ,కే వేణుగోపాల్, గడ్డం రాఘవరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, మునిరత్నం, రఘురామయ్య, వెంకటస్వామి, శివమణి పాల్గొన్నారు.

బాలాయపల్లిలో...

బాలాయపల్లి (డక్కిలి): వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వెంకటగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రామ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రకటించడంతో బాలాయపల్లిలో సంబరాలు చేశారు. మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి, రాంబాబునాయుడు పాల్గొన్నారు.

రాపూరులో

రాపూరు: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎంపిక చేయడంపై ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రాపూరులోని మూడురోడ్ల కూడలిలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, మేడా సునీల్ కుమార్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, మధురెడ్డి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై ఆయన స్వంత గ్రామమైన వాకాడులో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, వాకాటి రవి, శివయ్య, షబీర్, బాలకృష్ణయ్య, సుమంత్ పాల్గొన్నారు.





వెంకటగిరి: హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, బాలాయపల్లిలో సంబరాలు, డక్కిలిలో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు





వాకాడు: సంబరాలు జరుపుకుంటున్న నేతలు, కలువాయి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సంబరాలు, సైదాపురంలో..

గూడూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్



గూడూరు రూరల్: టవర్‌క్లాక్ సెంటర్ వద్ద సంబరాలు జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- సంబరాలు జరుపుకున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

గూడూరు రూరల్: వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను శనివారం సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసిన వారందరికీ గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు అందరం కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కొట్టు గోవర్దన్, మైనార్టీ కార్యదర్శి గఫూర్, మాజీ కౌన్సిలర్ కృష్ణప్రసాద్‌రెడ్డి, సేవాదళ్ సెక్రటరి పూర్ణచంద్ర, సుభాన్, అజీజ్‌ఖాన్, అల్తాఫ్, వెంకటేశ్వర్లు, రుద్రరాజు శ్రీనివాసులు, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ పాలన



వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ

కోట: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మహిళలకు రూ.6.34 కోట్ల వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోను ప్రజలు ఇబ్బంది పడకుండా సంక్షేమ పథకాలను కొనసాగించారని వివరించారు. నిత్యం రాష్ట్ర ప్రజల కోసం పరితపించే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ కోటయ్య, డీసీసీబీ డైరెక్టర్ నరమాల రమణయ్య, రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిరెడ్డి, ప్రసాద్‌గౌడ్, నాగూర్ రెడ్డి, గురుస్వామి, సుధారెడ్డి పాల్గొన్నారు.

నేదురుమల్లికి అభినందనల వెల్లువ




నేదురుమల్లికి అభినందలు తెలుపుతున్న వెంకటగిరి పట్టణ, బాలాయపల్లి నేతలు

వెంకటగిరి(సైదాపురం): వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ప్రకటించడంపై వెంకటగిరి పట్టణం, వెంకటగిరి రూరల్, బాలాయపల్లి, డక్కిలి, రాపూరు, సైదాపురం మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. వారు రామ్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, వెంకటగిరి పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వెంకటగిరి రూరల్, బాలాయపల్లి, వైఎస్సార్ సీపీ మండలాల అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు పులి ప్రసాద్‌రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, చింతల శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం కార్యదర్శి రామతులసి, నేతలు వెందోటి మధురెడ్డి, రావెళ్ల వెంకటకృష్ణమనాయుడు, రమేష్‌రెడ్డి, నారాయణరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

ఒకేసారి 175 మంది అభ్యర్థులను ప్రకటించిన ఏకైక నేత జగనన్న

వాకాడు: ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని 175 స్థానాలకు ఒకే సారి అభ్యర్థులను ప్రకటించిన ఏకైక నాయకుడు వైఎస్ జగనన్ అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి కొనియాడారు. ప్రత్యర్థులను సమర్థవంతంగా ఢీకొట్టగల వారిని ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే విజయం సాధిస్తారన్నారని చెప్పారు.

దంత వైద్యశాల ప్రారంభం



దంత వైద్యశాలను ప్రారంభిస్తున్న నేదురుమల్లి

వెంకటగిరి(సైదాపురం): పట్టణంలోని కైవల్యానది సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్ శేష్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ వైద్యశాలను శనివారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కళాధర్, వైఎస్సార్ సీపీ నేతలు పులి ప్రసాద్‌రెడ్డి, చెలికం శంకర్‌రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 570 కేసులు పరిష్కారం

గూడూరురూరల్: గూడూరు రెండో పట్టణంలోని కోర్టు హాలులో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 570 కేసులను పరిష్కరించినట్టు ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం తెలిపారు. ఆమె మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో 32 సివిల్, 187 క్రిమినల్, బ్యాంకులకు సంబంధించిన 139 ప్రీ లిటిగేషన్ కేసులు, 2 బీఎస్ఎన్ఎల్, 210 ఎస్‌టీసీ కేసులను పరిష్కరించి సుమారు రూ.1.45 కోట్ల పరిహారాన్ని బాధితులకు అందించామన్నారు.

కోటలో 37 కేసులు..

కోట: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 37 కేసులను పరిష్కరించినట్టు ఇన్‌చార్జ్ జడ్జి లోకనాథం తెలిపారు.


వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్:స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 117 కేసులు పరిష్కరించినట్టు జడ్జి అనూష తెలిపారు. బాధితులకు రూ.16.95 లక్షలు అందజేసినట్టు తెలిపారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 40 కేసులు పరిష్కరించినట్టు జడ్జి అనీల్‌కుమార్ తెలిపారు. వాటిలో 35 క్రిమినల్, 2సివిల్, 3 భరణం కేసులు ఉన్నాయన్నారు.

అంబేడ్కర్ భవన్ ప్రారంభం



అంబేడ్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న కిలివేటి

నాయుడుపేట టౌన్: బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగనన్న పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపికతో కలిసి ఆర్టీసీ బస్టాండు సమీపంలో రూ.60 లక్షలతో నిర్మించిన అంబేడ్కర్ భవన్‌ను ప్రారంభించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, దీన్ని సీఎం జగనన్న నిజం చేస్తున్నారని తెలిపారు. అంబేడ్కర్ భవన్‌లో 10, ఇంటర్ విద్యార్థులకు స్కిల్‌డెవలప్‌మెంట్‌తోపాటు పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు, అంబేడ్కర్ మిషన్ ట్రస్టు ప్రెసిడెంట్ పేర్నాటి వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు రామకృష్ణ, విశ్రాంత ఎంఈవో శ్రీనివాసులు, చేవూరి చెంగయ్య మాట్లాడుతూ నిరంతరం సేవలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్యకు బాసటగా నిలుస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఈదా రత్నశ్రీ, దారరవి, పేర్నాటి రాహుల్, అబోతులబాబు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ

తడ: ఎన్నికల సందర్భంగా సరిహద్దులోల్ ఏర్పాటు చేసిన చెక్ పోస్టును శనివారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లు, రాత్రి సమయాల్లో తనిఖీలకు ఉన్న వసతులు, రికార్డులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో విధి నిర్వహణలో సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

వంట నూనె దుకాణంలో చోరీ

నాయుడుపేట టౌన్: ఆంధ్రా బ్యాంక్ వీధిలో ఉన్న తిరుమల ఆయిల్ దుకాణంలో శుక్రవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం యజమాని తిరుమల వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి షాపును మూసివేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం దుకాణం వద్దకు చూడగా చోరీ జరిగినట్టు గుర్తించాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు దుకాణంలో ఉన్న సీసీ పుటేజీని పరిశీలించారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గూడూరు రూరల్: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కోడ్ అమలులో ఉంటుందని, ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని గూడూరు ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం.కిరణ్‌కుమార్ హెచ్చరించారు. ఆయన శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో పలు శాఖల అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ఫెక్సీలు, బ్యానర్లు తొలగించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని, పాత నేరస్తులను బైండోవర్ చేసినట్టు వెల్లడించారు. బహిరంగ సభలు, ర్యాలీలకు తప్పని సరిగా ఆర్వో, డీఎస్పీల అనుమతి తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

చిల్లకూరు: ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆయన శనివారం రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో వీఆర్ఏలు గ్రామంలో ఎక్కడ ఏమి జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. విగ్రహాలకు ముసుగు వేయాలని సూచించారు. ఆర్ఐ రమ్యస్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఇరకం మత్స్యకారులకు పూడిలో ఇళ్ల స్థలాలు

తడ: మండలంలో ఇరకం మత్స్యకారులకు పూడి గ్రామంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఈ క్రమంలో వారు శనివారం ఇరకం, పూడి గ్రామాలకు చెందిన పెద్దల సమక్షంలో మూకుమ్మడిగా భూమిపూజ చేసి ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. పులికాట్ సరస్సును నమ్ముకుని, చేపల వేట ఆధారంగా జీవనం సాగిస్తున్న మత్స్యకారులు నేటికీ వెనుకబడి ఉన్నారు. రోడ్డు వసతి ఉన్న ప్రాంతాల్లో ఇళ్లు కావాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు విన్నవించారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే కిలివేటి చొరవతో పూడి కుప్పం సమీపంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. అక్కడ శనివారం వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో మత్స్యకారులు భూమిపూజ చేశారు. నాయకులు వాసుమొదలియార్, జీ రత్నం , చిన్నప్పన్, తిరుమలైరెడ్డి, ఎం రమేష్‌రెడ్డి, శ్రీను మొదలి, గుణశేఖర్, వినోద్, అనీష్‌తోపాటు ఇరు గ్రామాల పెద్దలు ఆర్ శివాజీ, వాసు, రమేష్, కుమార్, మత్స్యకార జ్యూరీ పెద్దలు పీ జ్ఞానశేఖర్, భాస్కర్, రాజయ్య, శంకర్, వినోద్, సొసైటీ అధ్యక్షులు ఎం వినోద్ కుమార్ పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి



కోట: పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కలువాయి: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరుపుకున్నారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపీడీవో ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఓజిలిలో...

ఓజిలి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి ఎంపీడీవో శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఓజిలి సచివాలయంలోనూ పంచాయతీ కార్యదర్శులు నివాళులర్పించారు. ఈవోపీఆర్డీ మోహన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసూన, సిబ్బంది రవి, దిలీప్, ఏపీఎం నిర్మలమ్మ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏవో శివభాస్కర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిద్ధవరం పాఠశాలలో హెచ్ఎం షకీల, ఉపాధ్యాయలు గౌస్‌మొహిద్దీన్ నివాళులర్పించారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి ఎంపీడీవో సుధాకర్ పూల మాల వేసి నివాళులర్పించారు. అలాగే సైదాపురం బస్టాండ్‌లో ఎంఆర్‌పీఎస్ నాయకులు నివాళలర్పించారు.

కోటలో..

కోట: అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బజారువీధిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాస్కర్, నందగోపాల్, లక్ష్మయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి తహసీల్దార్ కె కళ్యాణి, డీటీ రాజేంద్ర నివాళులర్పించారు. అలాగే ఆర్యవైశ్య సంఘ నేతలు పాత బస్టాండు వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వెంకటగిరి రూరల్‌లో..

వల్లివేడు సమీపంలోఉన్న 9వ బెటాలియన్‌లోనూ పొట్టి శ్రీరాములుకు నివాళిలర్పించారు.